మార్కెట్‌లో క్రిస్మస్ సందడి

- క్రిస్మస్ వస్తువులకు భలే గిరాకీ
- గతంలో కొనుగోళ్ల కోసం వివిధ పట్టణాలకు..
- ఇప్పుడు సిరిసిల్లలోనే వెరైటీల్లో అమ్మకాలు

సిరిసిల్లటౌన్: పట్టణంలో క్రిస్మస్ శోభను సంతరించుకుంది. ఇళ్లు, చర్చిల్లో అలంకరించే ప్రత్యేక వస్తువులు మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. చూడగానే ఆకట్టుకునే రూపాల్లో లభిస్తున్న క్రిస్మస్ థింగ్స్ సంథింగ్ స్పెషల్‌గా నిలుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో అమ్మకాలు జోరందుకున్నాయి. క్రిస్మస్ పండుగపై సండే స్పెషల్ కథనం..



క్రిస్మస్ వస్తువులు

క్రిస్మస్‌కు అలంకరించే వస్తువులు మార్కెట్లో ముచ్చట గొలుపుతున్నాయి. వ్యాపారులు దుకాణాల్లో డిస్ప్లేలతో ఆకట్టుకుంటున్నారు. పండుగకు వినియోగించే ప్రత్యేక అలంకార వస్తువులు మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. క్రిస్మస్ ట్రీస్, శాంతాక్లాజ్, బెల్స్, బాల్స్, మాస్కులు, గిఫ్ట్ ఆర్టికల్స్, బెలూన్స్, కేక్‌లు, ఫొటోలు, శిలువలను వ్యాపారులు విక్రయిస్తున్నారు. క్రిస్టియన్ల పండుగల్లో ముఖ్యమైన రోజు క్రిస్మస్ నేపథ్యంలో వాడే వస్తువులు గతంలో కరీంనగర్, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. సిరిసిల్లలో ఇప్పుడు అన్నిరకాల క్రిస్మస్ వస్తువులు లభిస్తున్నాయి. గాంధీచౌక్, పాతబస్టాండ్, తదితర ప్రాంతాల్లోని, పలు దుకాణాల్లో ఈ వస్తువులను వ్యాపారులు విక్రయిస్తున్నారు.

వివిధ వెరైటీల్లో

క్రిస్మస్ వస్తువులు వివిధ వెరైటీల్లో లభ్యమవుతున్నాయి. పండుగ రోజు క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. పెద్దలకైతే బహుమతులు అందించి ఆశీర్వాదాలు పొందుతారు. ఇందుకు కావాల్సిన కపుల్స్, క్రిస్మస్ తాత మాస్కులు, క్రిస్మస్ ట్రీస్, స్టార్స్, లైటింగ్స్, అందమైన డిజైన్లలో కేక్‌లు సిరిసిల్లలో దొరుకుతున్నాయి. బేకరీలు, డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లో లభ్యత ఉన్న క్రిస్మస్ వస్తువులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. క్రిస్మస్ ట్రీస్ రూ. వందనుంచి రూ. 2,వేలు, జీసస్ ఫొటోలు రూ. 50 నుంచి రూ.వెయ్యి, గిఫ్ట్ ఆర్టికల్స్ రూ.వంద మొదలుకుని రూ.3వేల వరకు ధరలున్నాయి. ఇక డెకరేషన్‌కు కావాల్సిన బెలూన్లు, మెరుపు మెటీరియల్స్, లైటింగ్స్ తదితర వస్తువులను వ్యాపారులు హైదరాబాద్ నుంచి తెప్పించి విక్రయిస్తున్నారు. రీజనేబుల్ రేట్లకే క్రిస్మస్ థింగ్స్ లభ్యమవడం స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



స్థానికంగానే లభ్యం



క్రిస్మస్ వస్తువుల కోసం కొన్నేళ్ల క్రితం కరీంనగర్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు స్థానికంగా దొరకడం ఆనందంగా ఉంది. ట్రీస్, శాంతాక్లాజ్, అందమైన డిజైన్లలో కేక్‌లు అన్నీ సిరిసిల్లలోనే దొరుకుతున్నాయి.

–రెవరెండ్ సామ్‌కల్వల, బీవైనగర్ చర్చి పాస్టర్

ఏటా నెలరోజులు అమ్మకాలు



పట్టణంలో క్రిస్మస్ సందడి ప్రారంభమైంది. ఏటా నెల రోజులు క్రిస్మస్ వస్తువుల అమ్మకాలు జరుపుతాం. పండుగకు క్రైస్తవులకు కావాల్సిన అన్నిరకాల టాయ్స్, ట్రీస్, అలంకార వస్తువులు అందుబాటులో ఉన్నాయి. వస్తువులకు మంచి ఆదరణ ఉంది.

– వాసు వ్యాపారి, సిరిసిల్ల

క్లుప్తంగా

నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

వేములవాడరూరల్: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం జరగనుంది. నెలరోజుల క్రితం పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ.. కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

ఎంఈవోకు ఫిర్యాదు



ఎంఈవో రాజిరెడ్డికి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ, ఏబీవీపీ నాయకులు

ముస్తాబాద్: మండలకేంద్రంలో మతప్రచారం చేస్తున్న ఓ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, ఏబీవీపీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ మారవేని రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. ముస్తాబాద్ ఎంఈవో నిమ్మ రాజిరెడ్డికి ఈ మేరకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు క్రిస్మస్ వేడుకలంటూ శుక్రవారం రాత్రి ప్రైవేట్ పాఠశాలలో మత ప్రచారం చేశారని, పాస్టర్‌తో మత బోధనలు చేస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల భవనాన్ని నిర్మించారని, ఇతర రక్షణ చర్యలు తీసుకోకుండానే పాఠశాలను నడుపుతున్నారన్నారు. దీనిపై విచారణ చేసి పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు, రమేశ్, కిశోర్, రాజేశ్, ప్రకాశ్ తదితరులున్నారు.

తహసీల్దార్‌కు..

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి రైతులు మండల తహసీల్దార్ మారుతి రెడ్డికి శనివారం ఓ రైతుపై ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఓ రైతు ఇసు, మట్టిని తన పొలంలోకి వరద నీరు రాకుండా అక్రమంగా యంత్రాల సాయంతో అడ్డుకట్ట వేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించడంతో తహసీల్దార్ అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. అనుమతులు లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనసాగుతున్న సర్వే



సర్వే చేస్తున్న సిబ్బంది

చందుర్తి : మండలంలోని పలుగ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం చేపట్టారు. గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.

రేపు వైద్యశిబిరం

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాలాల్ జగదాంబ తండాలో ఈనెల 23న పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కార్డియోలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్, పీడీయాట్రీషన్, గైనకాలజిస్ట్ వైద్య నిపుణులు హాజరుకానున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కోరారు.

భజనమండలి అభివృద్ధికి సహకరిస్తా



ఎల్లారెడ్డిపేట: భజనమండలి అభివృద్ధికి సహకరిస్తానని ప్రభుత్వ మాజీ సలహాదారు రమణాచారి పేర్కొన్నారు. మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన భజనమండలి సభ్యులు శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి హాజరై, రమణాచారిని మర్యాదపూర్వకంగా కలిశారు. భజనమండలి సభ్యులు సూర నర్సయ్య, మోతె కిషన్‌రెడ్డి, బొమ్మడి రాయలింగం, తోపుచెర్ల నారాయణరావు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆహారోత్సవం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి వద్ద వంటకాలు తయారు చేసి పాఠశాలకు తీసుకొచ్చి ప్రదర్శించారు. పౌష్టికాహారం–ఆవశ్యకతపై హెచ్ఎం సంపత్‌కుమార్ వివరించారు. పిల్లలకు ఎక్కువగా కూరగాయలు, ఆకుకూరలు వండి పెట్టాలని సూచించారు. టీచర్లు మిట్టపల్లి ప్రశాంత్, నరేశ్, రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్



ఇల్లంతకుంట: దాచారం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులు

గంభీరావుపేట: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల పోషకాలతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ప్రదర్శన చేపట్టారు. పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట జెడ్పీహెచ్ఎస్‌లో పేరెంట్స్, టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. 105 మంది విద్యార్థులు వివిధ రకాల తెలంగాణ వంటకాలను ఈ ప్రదర్శనలో ఉంచి పోషక విలువల గురించి తెలిపారు. అనంతరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల గణితశాస్త్ర ఎగ్జిబిట్‌ను ప్రదర్శించారు. గణిత రంగోలి, క్విజ్ కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వేములవాడ రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : దాచారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులతో 70 రకాల వంటకాలను తయారు చేయించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, సురేశ్, దావీద్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, గర్జనపలి ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉదయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేశ్‌గౌడ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వేములవాడరూరల్: మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

పోలీస్ కస్టడీకి రాజన్న కోడెల నిందితులు

గీసుకొండ: వేములవాడ రాజన్న కోడెలను రైతుల పేరిట తీసుకొచ్చి కబేళాలకు అమ్ముకున్న ముగ్గురిని గీసుకొండ పోలీసులు మూడు రోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసులో నిందితులను మరింత విచారించాల్సి ఉందని కోర్టును కోరగా శనివారం అనుమతించినట్లు తెలుస్తోంది. గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబు, అనంతారం గ్రామానికి చెందిన మంద స్వామి, పసునూటి శ్యాంసుందర్ ప్రధాన నిందితులు. ఈనెల 10న గీసుకొండ పోలీసులు అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారు. ఈనెల 23 వరకు పోలీసులు విచారించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన కోడెల అమ్మకం వ్యవహారంలో నిందితులు పోలీసు విచారణలో ఏం విషయాలు చెబుతారో, ఆరోపణలు ఎదుర్కొంటున్న వేములవాడ రాజన్న ఆలయ అధికారులు, సిబ్బంది, గోశాల నిర్వాహకుల్లో ఎవరికి ప్రమేయం ఉందో వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

సంక్షిప్త వార్తలు

● సామాను దొంగిలించిన వ్యక్తి రిమాండ్

తంగళ్లపల్లి: తాళాలు పగులగొట్టి ఇంట్లోని సామాను దొంగిలించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. తంగళ్లపల్లిలోని ఇందిరానగర్‌కు చెందిన చింతల మహేశ్ తంగళ్లపల్లిలోని ఎడమల లలిత, క్యారం జగత్ కుమార్ ఇళ్ల తాళాలు పగుల గొట్టి ఇళ్లలోని ఇనుప పైపులు, రాడ్స్, ప్లాస్టిక్ డబ్బాలు దొంగిలించాడు. ఆటోలో పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నట్లు చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● ఉద్యోగులకు సన్మానం

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్లలో కానిస్టేబుళ్లుగా ఉద్యోగాలు సాధించిన అక్కెన పల్లి శేఖర్, మహంకాళి రాను ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు స్వప్న దేవరాజ్, జెట్టి అంజయ్య, మాజీ ఎంపీటీసీ తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని తడగొండకు చెందిన మిర్యాల సందీప్‌రెడ్డి ఇటీవల సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గ్రామ రెడ్డి సంఘం నాయకులు సందీప్‌రెడ్డిని ఆయన తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మిర్యాల సాకేత్‌రెడ్డి, కోశాధికారి గోదల మనోహర్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్‌రెడ్డి, ఆముదాల రాజిరెడ్డి, గోగూరి తిరుపతిరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, పాలకవర్గం సభ్యులను శనివారం మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేశ్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తీగల ప్రకాశ్‌గౌడ్, దాసుగౌడ్, నాగరాజుగౌడ్, నారాయణగౌడ్, తగౌడ సంఘం అధ్యక్షులు కొండ స్వామిగౌడ్, ఉపాధ్యక్షుడు కొండ స్వామిగౌడ్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

● కార్యవర్గానికి సత్కారం

సిరిసిల్లకల్చరల్: హైదరాబాద్‌లోని గెజిటెడ్ అధికారుల సంఘ కేంద్ర కమిటీ కార్యాలయంలో శనివారం నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. రాష్ట్రశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏలూరి శ్రీనివాసరావు, ఏనుగుల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 28 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఉమ్మడి జిల్లా అధికారుల సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్, సిరిసిల్ల అధ్యక్షుడు దేవానంద్ సమరసేన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబుతో పాటు అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కోనరావుపేట: రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్‌లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. యోగాతో కలిగే లాభాలను కరస్పాండెంట్ బాబు నంబియార్ వివరించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లతిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందస్తు మ్యాథమెటిక్స్ డేను నిర్వహించారు.

రాజన్న ఆలయ ఉద్యోగికి సన్మానం



ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగిని సన్మానిస్తున్న ఆలయ అధికారులు, సిబ్బంది

వేములవాడ: రాజన్న ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, ఈఈ రాజేశ్ శాలువాలు కప్పి సత్కరించారు. ఆలయ ఏఈవో జయకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు

ముస్తాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పిస్తున్నట్లు పోతుగల్ ఏఎంసీ చైర్‌పర్సన్ తలారిరాణి అన్నారు. మండలంలోని పోతుగల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన వాష్‌రూమ్స్‌ను చైర్‌పర్సన్ శనివారం ప్రారంభించారు. స్వశక్తి సంఘాల కమిటీలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు మెస్‌చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలకు జెట్టి మల్లేశం రూ.25వేల విరాళం అందించారు. ఇక్కడ విద్యాకమిటీ చైర్మన్ భార్గవి, హెచ్ఎం రాధాకిషన్‌రావు, నారాయణరావు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



కోనరావుపేట: మండలకేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. అయ్యప్ప సేవాసమితి సభ్యులు పెద్దఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు'

బోయినపల్లి: డాబీఆర్.అంబేడ్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని సీపీఎం మండ కార్యదర్శి గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.అహంకారపూరితంగా అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షా తీరును ఖండించాలన్నారు. ఆయన వెంట బొడ్డు రాజలింగం, పెగ్గెర్ల మహేందర్, అల్వాల అంజయ్య, పోచమల్లు, కొండయ్య, అంజి తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోనరావుపేట: కోనరావుపేట హైస్కూల్‌లో చదువుతున్న అనూష, ధర్మారం పాఠశాలకు చెందిన పూజిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో మురళీనాయక్, హెచ్ఎం రాజేశం తెలిపారు. అనుపురంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 22నుంచి 25వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలోని మల్కాజిగిరిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను పీఈటీలు అనూష, రేణు, ఉపాధ్యాయులు అభినందించారు.



చందుర్తి : మండలంలోని జోగాపూర్ గ్రామ శివారు రేణుకా ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద ఆర్అండ్‌బీ రోడ్డుపై గుంత ఏర్పడింది. రాత్రిపూట రోడ్డుపై గుంత కనిపించకపోవడంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు ఈ గుంతను పూడ్చివేయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనాదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
నవ్యశ్రీ ఆర్అండ్‌బీ ఏఈ, చందుర్తి, సెల్‌నెం: 9392494019

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



సిరిసిల్ల కల్చరల్ : భారతి విద్యాలయంలో గణిత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



గంభీరావుపేట: దమ్మన్నపేటలో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



ముస్తాబాద్: జెడ్పీ హైస్కూల్‌లో..



ఎల్లారెడ్డిపేట : గొల్లపల్లిలో ..

ఘనంగా గణిత దినోత్సవం

గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్నిమండల విద్యాసంస్థల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. శ్రీనివాస రామానుజంను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత ఆకట్టుకోగా ప్రదర్శన గణిత క్విజ్, టెస్ట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ఆయా విద్యాసంస్థల అధినేతలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

'బీఆర్ఎస్ నాయకుల మాటలు విడ్డూరం'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: కేటీఆర్ అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండం చేస్తామన్న బీఆర్ఎస్ నాయకుల మాటలు విడ్డూరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గౌస్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. వెంటనే బీఆర్ఎస్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పు చేయనప్పుడు కేటీఆర్ హైకోర్టుకు ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ జైలుకు పంపడం ఖాయమన్నారు. సమావేశంలో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, తదితరులు పాల్గొన్నారు.

31 వరకు దరఖాస్తుల ఆహ్వానం

బోయినపల్లి: మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీతో స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని మైనార్టీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మహ్మద్ హుస్సేన్ శనివారం కోరారు. ప్రభుత్వం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీ మహిళలకు ఉచితంగా కుటు మిషన్లు పంపిణీ చేస్తుందన్నారు. పథకం లబ్ధికోసం ఈనెల 31 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని మహ్మద్ హుస్సేన్ కోరారు.

స్కూటీ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

బోయినపల్లి: మండలంలోని స్తంభంపల్లి గ్రామ పరిసరాల్లో స్కూటీ అదుపుతప్పి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. గంగాధర మండలకేంద్రంలోని గురుకుల కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ వెంకటేశ్ నైట్ స్టడీ అవర్స్‌లో హాజరయ్యేందుకు వేములవాడ నుంచి గంగాధరకు వెళ్తున్నాడు. స్తంభంపల్లి పరిసరాల్లో నిర్మాణంలో ఉన్న గంజివాగు బ్రిడ్జి వద్దకు రాగానే మొరం కుప్ప వద్ద స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. దీంతో వెంకటేశ్‌కు గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆటోలో వేములవాడ ఆస్పత్రికి తరలించారు. బ్రిడ్జి నిర్మాణంలో ఆలస్యం కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు వాపోతున్నారు.

నియామకం



బోయినపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ బీసీ యువజన సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు దండు వినోద్, మండల అధ్యక్షుడు సంబు మహేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన విలాసాగర్ గ్రామానికి చెందిన ఏనుగుల అనిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించినట్లు పేర్కొన్నారు. మండల కమిటీ సభ్యులు పెరుక మహేశ్, రాజేందర్, శ్రీను, శేఖర్, వి నోద్, హరికృష్ణ, పలుగ్రామాల అధ్యక్షులు ఉన్నారు.

వేములవాడఅర్బన్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం వేములవాడ అర్బన్ మండల ఇన్‌చార్జిగా పార్వతి మధుగౌడ్‌ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మేకల పర్శరాం ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా మధుగౌడ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన అరుణ్, అరుణ్ తేజ చారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.